# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 28 అక్టోబర్ | 2023 | పేజీలు: 9




## రాజగోపాల్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వేముల



**చిట్యాల, అక్టోబర్ 27(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో చేరిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఢిల్లీలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మరియు నకిరేకల్ నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కమలం సభ... అట్టర్‌ప్లాప్...?

## పది నిమిషాల వ్యవధితోనే ప్రసంగం ముగించిన అమిత్‌షా







- సభలో కనిపించని జోష్
- మీటింగ్ ప్రాంగణంలో పలు చోట్ల ఖాళీ కుర్చీల దర్శనం
- సభ స్థలి నుంచి ముందే వెళ్లిన మహిళలు
- నిరాశ చెందిన..... కాషాయ అభిమానులు

**సూర్యాపేట అక్టోబర్ 27 మనం ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన భారతీయ జనతా పార్టీ జన గర్జన సభ చప్పగా సాగిందని విమర్శలు ఆ పార్టీ వర్గాల నుండే వినపడుతుంది...... కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పాల్గోన్న ఈ బహిరంగ సభలో పలుచగా జనంలేక వెలవెలబోయింది.... కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రసాంగాన్ని వినాలనే జోష్‌తో దూరబార ప్రాంతాల నుంచి వచ్చిన కమలనాధులకు నిరాశే ఎదురైంది..... కనీసం పది నిమిషాల వ్యవదిలోనే అమిత్‌షా ప్రసంగాన్ని ముగించడం తీవ్ర అసహానం కలిగించింది..... అధికార బిఆర్ఎస్ **మిగతా 2లో...**

## ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అర్.వి.కర్ణన్
- దేవరకొండ ఎన్నికల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం



**నల్గొండ అక్టోబర్ 27 (మనం న్యూస్)** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారు లు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అర్.వి.కర్ణన్ అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవల సిన విధులపై నల్గొండలో కె.పి.ఎం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, దేవరకొం డలో ఎం.కె.అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణా కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అర్.వి కర్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే పారదర్శకం గా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమిషన్ అందించే పుస్తకాలను, ఇతర మెటీరియల్‌ను సంపూర్ణంగా చదవా లని, ముఖ్యమైన సెక్షన్లు, నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ లను సీల్ చేయడం, ఈ.వి.యం.లు, వివి ప్యాట్ ల ఉపయోగం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నిర్దేశిత ప్రోపార్మా లు సమర్పించడం,మాక్ పోలింగ్ నిర్వహణ, ఈ.వి.యం.లు రీప్లేస్ చేస్తే సెక్టర్ అధికారులకు సమాచారం అందించి రికార్డ్ చేయాలని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న పి. ఓ., ఏ.పి.ఓలకు రెండవ శిక్షణా కార్యక్రమంలో ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ అందచేయడం జరుగుతుందని, మూడవ విడత శిక్షణలో విధులు నిర్వహిస్తున్న చోట పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేసిన బాక్స్ లో వేయాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో ఎదురైన **మిగతా 2లో...**



## 4వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

- మూడవసారి మీ ముందుకు వచ్చా
- ఆశీర్వదించండి
- గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**యాదగిరిగుట్ట, అక్టోబర్27 (మనం న్యూస్)** గతంలో ఆలేరు నియోజకవర్గం ఎడారిలా మారిందని ప్రజలు వలసలు వెళ్లారని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వ ంలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని ఆయన ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గంలో నాలుగు వేల కోట్లతో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టారని ఇంకొంచెం చేయాల్సి ఉందని మూడవసారి ప్రజల **మిగతా 2లో...**

## ధాన్యం కొనుగోలు వేగంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జండగే హనుమంతు కొండిబా



2లో

## ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి

- జిల్లా ఎస్పీ అపూర్వరావు



**చింతపల్లి అక్టోబర్ 27 (మనం న్యూస్):** గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా ఎస్పీ అపూర్వరావు పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ రాష్ట్ర ప్రధాన **మిగతా 2లో...**

c m y k

## ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)**


సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలని, ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ నూతన సూచనలు ఆదేశాలు జారీ చేస్తుందని వాటిని పాటించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రవి,శ్రీ రాములు, తహసిల్దార్లు, శిక్షణ జిల్లా నోడల్ అధికారి రాజ్ కుమార్, నియోజకవర్గ శిక్షణా నోడల్ అధికారి కత్తుల అరుంధతి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు తరాల పరమేశ్, సోమయ్య, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

రహదారిపై వెళ్లే వాహనాలను క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించాలని ఆమె సూచించారు. వాహనాలలో అక్రమంగా డబ్బులు మద్యము తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆధారాలు ఉన్న ఎడల వారిపై చర్యలు తీసుకోకుండా వారు పంపించవలసిన బాధ్యత పోలీసులకు ఉందన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో సిబ్బంది క్షేత్రస్థాయిలో గస్తీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచార నేపథ్యంలో గ్రామాలలో ఎవరైనా ఆవాంఛనీయ సంఘటనలు చేసేందుకు ప్రయత్నించే వారిని అదుపులోకి తీసుకోవాలన్నారు. గోడకొండ్ల, కుర్మేడ్, వింజమూరు, నసర్లపల్లి, చింతపల్లి వద్ద చెక్పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణంగా పరిశీలించవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ఆమె వెంట దేవరకొండ డిఎస్పి, నాంపల్లి సీఐ చింతపల్లి ఎస్ఐ సతీష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఖ

## యల్లావుల జయమ్మ మృతి బాధకరం



**హుజూర్‌నగర్,అక్టోబర్27,మనంన్యూస్:** పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు యల్లావుల లింగయ్య సతీమణి యల్లావుల జయమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్, పట్టణ సీపీఐ కమిటీ సభ్యులు జయమ్మ మృతదేహంపై పార్టీ కండువ కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జయమ్మ మృతి పార్టీకి తీరని లోటని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుబూతి తెలిపారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జయమ్మ మృతి పట్ల సంతాపం ప్రకటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు యల్లావుల రాములు, పాలకూరి బాబు, ఉస్తేల నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, ధనుంజయనాయుడు, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, మామిడి వెంకయ్య, గొట్టే రామయ్య, జక్కుల వీరయ్య, అట్లూరి హరిబాబు, యరగాని గుర్వయ్య, నాగారపు పాండు, అజీజ్‌పాషా, బెల్లంకొండ అమర్‌లు పాల్గొన్నారు.

# కమలం సభ..... అట్టర్‌ప్లాప్.....?

**(మొదటి పేజీ తరువాయి)**

పార్టీ పాలనను ఎండగట్టడంలో అమిత్‌షా విఫలమయ్యారనే వాదన వినపడుతుంది.... రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్ర సహాయ మంత్రి కిషన్ రెడ్డి మాత్రమే కొంతమేర ఉత్తేజ పరిచే ప్రసంగాన్ని చేశారే తప్ప అమిత్‌షా ప్రసంగం మాత్రం ఇక్కడి ఆ పార్టీ అభిమానులను నిరాశకు గురిచేసిందనే చెప్పవచ్చు...... సభ కొనసాగుతున్నంతసేపు ఏలాంటి జోష్ కనిపించలేదు..... సభ ప్రాంగణంలో పలు చోట్ల ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడం గమనార్హం...... అంతే కాకుండా సభకు వచ్చిన మహిళలు ప్రసంగం మొదలుకాకుండానే వెనుదిరిగిన దృశ్యాలు దర్శనమిచ్చాయి....... రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలపై ఒకటి రెండు అంశాలే తప్ప పెద్దగా విమర్శించిన దఖాలులేకపోవడంతో ఇదేమి సభ అంటు ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు చెవులు కొరుక్కుంటున్నట్లు వినిపించింది..... అధికార పక్షం బిఆర్ఎస్, ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీని ఆడపదడపా విమర్శించడమే తప్ప విధాన పరంగా ప్రసంగించకపోవడం బిజెపి శ్రేణులను కలవర పెడుతుంది..... ఎన్నికలు సమీపిస్తున్న వేళ నూతన ఉత్తేజంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జన గర్జన సభ నాయకులు, కార్యకర్తలను పూర్తిస్థాయిలో చైతన్య పరచలేదనే వాదనలు బలంగానే వినబడుతున్నాయి.....రాష్ట్రంలో జరిగిన కీలక పరిణామాల నేపథ్యాలలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు..... బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయనే అపవాదుకు చెక్ పెట్టె విధంగా ప్రసంగం జరుగలేదనే విషయాన్ని అక్కడున్న కొంతమంది కార్యకర్తలే చెప్పుకోవడం కొసమెరుపు.... రెట్టింపు ఉత్సహంతో జరగాల్సిన సభ ఒక్కసారిగా నైరాశ్యానికి గురి చేసిందనే విమర్శలు తలెత్తుతున్నాయి...... ఎన్నికల సమయం కావడంతో పేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పోటి చేసే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఒకరకంగా ఇబ్బందికరంగా మారే పరిస్థితి కనబడుతుందని, రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు......

# 4వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

**(మొదటి పేజీ తరువాయి)**

ముందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చానని ప్రజలు ఆశీర్వదిస్తే ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండ కింద రాజ గోపురం దగ్గర కొబ్బరికాయ కొట్టి స్వామి వారి ఆశీస్సులతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మొదటగా మండలంలోని సైదాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైదాపురం గ్రామంలోని మహిళలు యువతులు గ్రామ ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. ప్రచారం నిర్వహిస్తున్న గొంగిడి సునీతకు జేజేలు పలికారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అనగానే ప్రజలు చేతులెత్తి కారు గుర్తుకే మేము ఓటు వేస్తాం అని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లోని ప్రతి



మండలం ప్రతి గ్రామాన్ని తమ సొంత గ్రామంగా భావించి అభివృద్ధి చేశానని అలాగే సైదాపురం గ్రామం నుండి కూడా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగిందని అన్నారు. డిసిసిబి చైర్మన్ గొంగిడి



మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కెసిఆర్ మేనిఫెస్టో తోపాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలను నాయకులను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

– అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



**మేళ్ళచెర్వు,అక్టోబర్27,మనంన్యూస్:** మేళ్ళచెర్వు మండల కేంద్రానికి చెందిన ముస్లీం బజార్,చెర్వుకట్ట కాలనీకు చెందిన 150మంది రషీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చానన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఇమ్రాన్, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి

**భువనగిరి, అక్టోబర్ 27 (మనం న్యూస్):** రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగంగా నిర్వహించేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ధాన్యం కొనుగోళ్ల గురించి నియమించబడిన మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆయన సమావేశమై ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం వారు చేపట్టవలసి పనులపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ప్యాక్స్, ఐకెపి, వ్యవసాయ శాఖ ద్వారా మొత్తం 312 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకోసం మిల్లర్లను, రవాణా కాంట్రాక్టర్లను సిద్ధం చేయడం జరిగిందని, రైతుల నుండి 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, వసతులు ఉండేలా చూడాలని, రైతుల నుండి వెంట వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని, వారికి ఎలాంటి సమస్యలు కలుగకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం తేమ శాతం పరీక్షించాలని, రైతులకు తేమ శాతంపై అవగాహన కలిగించేలా చూడాలని, మాయిశ్చర్ రాగానే నాణ్యతా ప్రమాణాల నిబంధనల మేరకు సర్టిఫికెట్ ఇచ్చి వెంటనే కాంటా వేసేలా చర్యలు తీసుకోవాలని, ట్యాగ్ అయిన వాటిని మిల్లులకు పంపాలని, కేంద్రాల ఇన్చార్జీల ఫోన్ నెంబర్లు, ట్రాన్సుపోర్ట్ వారి ఫోన్ నెంబర్లు, ఏమిల్లుకు ఏ సెంటర్ అనే ట్యాగ్ లిస్టు స్పెషల్ ఆఫీసర్ల వద్ద ఉండాలని, మిల్లర్ల వద్ద లారీలు త్వరగా అన్లోడ్ జరిగేలా చూడాలని తెలిపారు. తరుచూ కొనుగోలు కేంద్రాలను పరిశీలిం చాలని, కొనుగోళ్లు తక్కువ ఉన్న కేంద్రాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఒపిఎంఎస్ లో ఏరోజు కొనుగోళ్లు ఆ రోజే డాటా ఎంట్రీ చేయాలని, తద్వారా రైతులకు వెంటనే డబ్బులు వారి ఖాతాలలో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, చౌటుప్ప ల్ రెవిన్యూ డివిజనల్ అధికారి జగన్నా థరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిప్యూటీ సిఇఓ శ్రీనివాసరావు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగలక్ష్మి, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, ఎస్.సి. కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన అధికారి యాదయ్య, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా లేబర్ ఆఫీసర్ మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నియంతత్వ పాలనకు చరమగీతం

- బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటేస్తే మజ్లీజ్‌కు వేసినట్లే
- తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం ప్రత్యేక నిధులను కేటాయించింది
- దళితులు బిసిలను మోసం చేసిన గులాబి పార్టీః కేంద్ర మంత్రి అమిత్‌షా
- విద్యావైద్యానికి బిజెపి పెద్ద పీట వేస్తుంది
- అవినీతిని సమూలంగా రూపుమాపుతాంః రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి





**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 27 మనం న్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా కొనసాగుతున్న నియంతృత్వ, కుటంబ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా విమర్శించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి జనగర్జన సభకు హజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజనుద్దేశించి మాట్లాడుతూ...... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా రెపరెపలాడుతుం దన్నారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి సిఎం కేసిఆర్ మోసం చేశారని, అంతేకాకుండా దళితులకు మూడెకరాల భూమి కేటాయింపు, పూర్తిస్థాయిలో దళిత బందును అమలు చేయకపోగా కమిషన్ల రూపంలో గులాబి పార్టీ ఎమ్మెల్యేలు దోచుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే మజ్లీజ్ పార్టీకి ఓటు వేసినట్టేనని అన్నారు. మూడవ సారి ముఖ్యమంత్రిగా కేటిఆర్‌ను చేయాలనే ఉద్దేశ్యంతోనే కేసిఆర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, 9 సంవత్సరాల పాలనలో ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అవినీతి తాండవిస్తుందని, అభివృద్ధి సంక్షేమ పథకాల పేరా దోపిడికి పాల్పడుతున్నారని, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలకు కేంద్ర నిధులు 80 శాతం ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటిని తీసుకుని వచ్చి సమ్మక్క సారక్క యూనివర్సిటిగా నామకరణం చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని, మహిళలు గౌరవంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో ఇంటింటికి మరుగుదోడ్లను ఏర్పాటు చేయడం గత నాలుగు సంవత్సరాలుగా 5 కేజీల ఉచిత బియ్యం అందిస్తున్నామని, కిసాన్ సమ్మృద్ది యోజన కింద ఎకరానికి రూ. 6వేలును రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, రాష్ట్రంలో మరోకసారి కేసిఆర్ అధికారంలోకి వస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తాడని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా వివాస్పదంగా ఉన్న అయోధ్య రామాలయం సమస్యను ప్రధాని మోడీ పరిష్కరించారని, కాశ్మీర్ సమస్యను రూపుమాపడంలో కృషి చేశారని తెలిపారు. కుటుంబ పాలనకు బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఆరాటపడుతున్నాయని, బిజెపి అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు, నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గోన్నారు.

**రాష్ట్రంలో విద్యావైద్యారంగాన్ని ప్రతిష్టపరుస్తాంః కిషన్‌రెడ్డి**

రాష్ట్రంలో త్వరలో జరుగబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలో వస్తే విద్యా, వైద్యరంగంలో సమూల మార్పులను చేపడతామని, అవినీతి అంతమోందిస్తామని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన జన గర్జన సభలో పాల్గోని మాట్లాడుతూ..... బిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ నాయకులే లాభ పడ్డారని, ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి పథకాలు పూర్తిస్థాయిలో అందలేదని, రైతులకు రుణమాఫి, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్‌లు పూర్తిగా అందించలేకపోయారని విమర్శించారు. ధనిక రాష్టంగా ఉన్న రాష్టాన్ని అప్పులపాలు చేశారని, విద్యకు సరైన వెసులుబాటు ఇవ్వని ముఖ్యమంత్రి మధ్యానికి మాత్రం ప్రధాన్యత ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎల్‌కేజి నుండి పిజి వరకు ఉచిత విద్యగా అందిస్తామని ప్రగల్బాలు పలికారన్నారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి పనికైనా కేంద్ర ప్రభుత్వం నిధులు అధిక మొత్తంలో అందిస్తుందని తెలిపారు. ఉచితంగా పేదలకు 6 కేజీల బియ్యాన్ని ప్రతినెల అందిస్తున్న ప్రభుత్వం బిజెపి అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏ పథకమైన అది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల కొరకు మాత్రమే ప్రవేశ పెట్టిందని,వారే లాభపడ్డారని విమర్శించారు. సూర్యాపేట లో అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# బహుజనుల బ్రతుకులు మారలేదుః వట్టె జానయ్య



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 27 మనం న్యూస్ః** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు మారుతాయని అనుకుంటే, రాష్ట్రంలో రెండు పర్యాయాలు గెలిచిన బిఆర్ఎస్ పార్టీ వల్ల ఏలాంటి ఫలితం లేదని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట, చివ్వెంల, పెన్ పహాడ్ మండలాలలో పలువురు ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలను జానయ్య యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో అగ్రకులాలు రాజ్యమేలుతు న్నాయని, అడుగడుగున బహుజనులను మోసం చేస్తు వారి పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం ఏర్పడగానే దళితుడిని సిఎం చేస్తానని, మూడెకరాల భూమిని ఇస్తానని, దళిత బంధు పథకాన్ని దళితులందరికి అందిస్తానని, బిసి బంధును బిసిలో కొందరికే పరిమితం చేసి మిగిలిన వారికి అన్యాయం చేశారని, కల్లుగీత కార్మికులకు రూ. 5 లక్షలు ప్రమాద బీమాగా ఇస్తానని గౌడ కులస్తులను మోసం చేశారని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని నిరుద్యోగులను ఇవ్వకుండా కాలం వెళ్లదీశారని, ఇలా చెప్పుకుంటు పోతే వారి ఆగడాలకు బలైంది బహుజనులేనని ఇకనైన మౌనం వీడి రాజ్యాధికారం దక్కే విధంగా బిఎస్పీని గెలిపించాలని కోరారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అభివృద్ధి చేశానని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వీరి మాటలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, అగ్రకులాల నుండి విముక్తి కొరకు బిఎస్పీ ఏనుగు గుర్తును గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని రాజ్ నాయక్ తండాకు చెందిన భూక్యా భద్రమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న జానయ్య సతిమణి 13వ కౌన్సిలర్ వట్టె రేణుక మృతురాలికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు గునగంటి జనార్థన్, బెల్లంకొండ వెంకన్న, ఆకుల సైదులు, కుంభం వెంకన్న, అన్వేష్, సైదులు, కృష్ణయ్య, స్టాలిన్, సతీష్, శివ, బోయ సైదులు, సతీష్, రవి, భూక్యా అనసూయ, రవి, సైదా, లింగ, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# జీ తెలుగులో కుటుంబం అవార్డ్స్




**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 27 మనం న్యూస్ః** ప్రతి సంవత్సరం ఉత్తమ అవార్డులను అందిస్తు నటిన టులలో నూతన ఉత్తేజాన్ని కలిగించే విధంగా రెండు రాష్ట్రాల ప్రజలు ఎంతో అభిమానించే జీ తెలుగు టె లివిజన్‌లో కుటుంబం అవార్డ్స్‌ను ప్రధానం చేయడం జరుగుతుందని,అదే సాంప్రదాయాన్ని ఈ సవంత్సరం కూడా కొనసాగిస్తున్నట్లు ఆ చానెల్ యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 29న సాయంత్రం 6 గం. లకు కుటుంబం అవార్డ్స్ 2023 ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమానికి వెండితెర, బుల్లితెర నటులు హజరవుతారని, పుట్టింటి వెలుగు, ఆత్మీయపురస్కారం, జీ తెలుగు చిచ్చరపిడుగు, రొమాంటిక్ కపుల్, బెస్ట్‌కెమిస్ట్రీ, ఉత్తమ కొడుకు, జీ నారీ శక్తి, తెలుగు వెలుగు, వంటి అవార్డులను ప్రధానం చేస్తున్నట్లు పేర్కోన్నారు. యాక్టర్లు నాని, రామ్‌గోపాల్ వర్మ, సంయుక్తా మీనన్, రేణుదేశాయ్, అనిల్‌రావిపూడి, తరుణ్ భాస్కర్, అనంత్ శ్రీరామ్, కావ్య కళ్యాణ్, అనసూయ, సుమ, రాజీవ్ కనకాల, రఘుబాబు, పాయల్ రాజ్‌పుత్, వంటి వారు హజరవుతున్నట్లు తెలిపారు. మైమరపించే నృత్య ప్రదర్శనలు, యాంకం ర్లుగా రవి, శ్యామలలు వ్యవహరించనున్నారన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక



**హుజూర్‌నగర్,అక్టోబర్27,మనంన్యూస్ః** మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో గురువారం రామాలయ దేవాలయం అవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని కులపెద్దలు తీర్మాణించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవరకొండ శంభయ్యచారి, ప్రధాన కార్యదర్శిగా సోమవరపు వెంకటాచారి, కోశాధికారి ఉప్పల లక్ష్మీనర్సయ్య, గౌరవ అధ్యక్షుడిగా కడవెండి వెంకటాచారి, గౌరవ సలహదారులుగా చెన్నుమల్లు పిచ్చయ్య, ధర్మూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా చేపూరి నర్సింహచారి, సహయకార్యదర్శిగా విశ్వరూప చారి, కార్యవర్గసభ్యులుగా వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, అమరయ్య, శంకరచారి, వెంకటబ్రహ్మం, శ్రీనివాస్, గోపికృష్ణ, నరేష్, నర్సింహచారి, వెంకటాచారిలను కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగేంద్రచారి, శ్రీనివాసచారి, నరేష్, నాగయ్య, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫీ పాయింట్స్ పరిశీలన



**సూర్యాపేట అక్టోబర్ 27 మనం ప్రతినిధిః** జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని ఓటర్లకు ఓటు పై అవగాహన కల్పించే సెల్ఫీ పాయింట్స్‌ను శుక్రవారం కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఓటర్లను చైతన్యపరిచేందుకు ఈ ఓటర్ సెల్ఫీ పాయింట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవిఎం, వివి ప్యాట్స్‌పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఆశోక్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## జనగర్జన సభకు బయలుదేరిన బీజేపీ నాయకులు



**నాగారం, అక్టోబర్27(మనం న్యూస్)ః** సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం బిజేపి తలపెట్టిన జనగర్జన సభకు నాగారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నర్సయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానికులకే పట్టం కట్టాలని స్థానికేతరులను తరివికొట్టాలన్నారు. టీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలు ప్రజలను ప్రలోభాల గురి చేస్తున్నాయని అన్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో శాగంటి వీరభద్రయ్య, శాగంటి సత్తయ్య, మల్లెపాక ఎలేందర్, శోభ, గెండెల ఉప్పలయ్య, సోమశేఖర్, దశరధ, గోపి, శేఖర్, లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు పాలను సాగనంపాలి: మాజీ ఐఏఎస్ మురళి



**తిరుమలగిరి అక్టోబర్ 27 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గపు పాలనను సాగనంపాలని, జాగో తెలంగాణ సోషల్ నెట్ వర్క్ కన్వీనర్ మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జాగో తెలంగాణ బస్ యాత్ర తెలంగాణ చౌరస్తాకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తుంగతుర్తి ప్రాంతంలో 5 సంవత్సరాలలో వేయ్యి కోట్ల ఇసుక కుంభకోణం జరిగిందని ఆరోపించారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకులు బాగుపడుతాయంటే, కేసిఆర్ కుటుంబం బాగుపడిందని తెలిపారు. కేసిఆర్ కాళేశ్వర ప్రాజెక్ట్ గొప్పదని చెప్పి ఇప్పుడు పిల్లర్లు కుంగిపోయి ప్రమాదంగా తయారు అయ్యాయన్నారు. రైస్ మిల్లుల యజమానులతో దళారులు కుమ్మక్కై అన్నదాతలను నిలువున దోపిడి చేస్తున్నారని పేర్కొన్నారు. రుణమాఫి పూర్తి స్థాయిలో జరుగలేదని, వాడవాడలా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయని, యువతను తాగుబోతులుగా తయారు చేసి ఉపాధికల్పించకపోవడం ఏంటాని ప్రశ్నించారు. ఇదేమని ఎదిరిస్తే దాడులకు సైతం దిగుతున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైన యువత మేల్కొని కేసిఆర్ మాఫియాను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రో. వినాయకరెడ్డి, లక్ష్మీనారాయణ, సాయిబాబా, గోవర్ధన్, పృథ్విరాజ్ తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని దర్గాలో ప్రత్యేక పూజలు



**జాజిరెడ్డిగూడెం,అక్టోబర్27(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి గాదరి కిశోర్‌కుమార్‌తోనే సాధ్యమన్నారు. భారీ మెజార్టీతో కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీను, బొమ్మరబోయిన వెంకన్న, లొడంగి నాగరాజు, కుంభం నాగరాజు, నిమ్మల యాదయ్య, చింతల సురేష్, కమటం రాజు, గోగుల రాంమ్మూర్తి, సందీప్, మహేష్, శేఖర్, రాజు, సమ్మయ్య, నరేష్, శ్రీకాంత్, రాజశేఖర్, స్వామి, శిగ, నవీన్, శ్రీను, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**తిరుమలగిరి, అక్టోబర్27(మనం న్యూస్):** తిరుమలగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నెమ్మరగొమ్ముల స్నేహలత అధ్యక్షతన శుక్రవారం జరిగింది. వివిధ శాఖలకు చెందిన అధికారులు మూడు నెలల కాలంలో చేసిన కార్యక్రమాలను చదివి వినిపించారు. ఈసమావేశంలో జడ్పీటీసీ అంజలిరవీందర్, ఎంపీడీవో ఉమేష్‌చారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద మృతి కేసు చేదించిన పోలీసులు

**- రెండు హత్యలను ఒకటి రోడ్డు ప్రమాదంగా మరొకటి ఆత్మహత్యగా చిత్రీకరించిన నిందితులు**

**- రెండు హత్యలు చేసిన నిందితులు.**

**- పక్కా ఆధారాలతో నిందితుల రిమాండ్.**

**ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 27 మనం న్యూస్:** జిల్లా ఎస్పీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే గారు. ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీ రాత్రి సూర్యాపేట పట్టణ PS పరిది శ్రీరామ్ నగర్ కాలనీ నందు వివాహితుడు షేక్ రఫీ ఉరి వేసుకుని చనీపోయినట్టు, మృతి పై అనుమానాలు ఉన్నాయని సోదరుడు పిర్యాదు చేయడం జరిగినది. పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మృతిని భౌతికకాయం ను పోస్టుమార్టం చేయడం జరిగినది. పోస్టుమార్టం రిపోర్టు పై అనుమానాలు వచ్చిన దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ కేసులో టెక్నికల్ ఆధారాలను సేకరించి రఫీ హత్యకబడ్డడు అని గుర్తించి మృతిని బార్య నస్రీన్‌ను, ఆమెతో సంభందం ఉన్న భూక్యా వెంకన్న ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తన భర్తను తనతో సంబంధం ఉన్న వెంకన్న అతని స్నేహితులతో కలిసి పథకం ప్రకారం హత్యచేశామని మృతిని బార్య ఒప్పుకోవడం జరిగినది. ఇది ఇలా ఉండగా జూలై నెల 8 వ తేదీన రాత్రి సమయంలో వెంకన్న తన భార్యను బండిపై తీసుకుని సూర్యాపేట వస్తు మార్గం మధ్యలో చందుపట్ల వద్ద బైక్ ను కావాలని ప్రమాదానికి గురిచేసి బార్య రమాదేవినీ కోట్టి చంపి రోడ్డుప్రమాద మరణంగ చిత్రీకరించి ఎవ్వరికీ అనుమానం రాకుండా జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు వైద్యం చేయించుకున్నాడు. ఈ మరణం పై వెంకన్న ను విచారించగా కావాలని ప్రమాదం చేసి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. ఇద్దరి అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నారని భూక్యా వెంకన్న తన భార్య రమాదేవి నీ పథకం ప్రకారం హత్య చేయగా షేక్ నస్రీన్ తన భర్త రఫి నీ ప్రియుడితో కలిసి మరో ఇద్దరు అక్కినపల్లి శ్రీశైలం, సారగండ్ల మధు అనే ఇద్దరు స్నేహితులతో కలిసి హత్య చేసింది. నలుగురు నిందితులను వారి వారి నివాసాల వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగినది.

**నేర విధానము**

భూక్యా వెంకన్న, అక్కనపల్లి శ్రీశైలం మరియు సారగండ్ల మధు ముగ్గురు స్నేహితులు. భూక్యా వెంకన్నకు షేక్ నస్రీన్ అను ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకొనగా! అట్టి విషయం ఇద్దరి ఇండ్లలో తెలిసిన తరువాత, భూక్యా వెంకన్న,నస్రీన్ కలిసి భూక్యా వెంకన్న భార్యను, నస్రీన్ భర్త రఫీ ని అడ్డుతోలిగించుకొని ఇద్దరు కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు. పథకం లో బాగంగా తేదీ: 08-07-2023 రోజు రాత్రి 8 గంటల సమయంలో వెంకన్న అతని బార్య రమాదేవి కలిసి వారి స్వగ్రామం బళ్ళు తండా నుండి సూర్యాపేటకు వస్తున్న క్రమమంలో భీమళ తండాకు బండమీది చందుపట్లకు మధ్య బండిని ప్రమాదానికి గురి చేసి పథకం ప్రకారంగా బార్య తలని పట్టుకొని బలంగా తలపై కొట్టి చంపి యాక్సిడెంట్ గా చిత్రీకరించినాడు, భూక్యా వెంకన్న కూడా రెండు రోజులు శ్రీహన్ హాస్పిటల్ అడ్మిట్ అయ్యి కోమలో ఉన్నట్లు నటించినాడు. (ఇట్టి విషయంలో చివ్వెంల పోలీస్ స్టేషన్ లో ఆక్సిడెంట్ మరణంగా గా కేసు నమోదు చేసినారు.) భూక్యా వెంకన్న భార్య మరణాంతరం షేక్ నస్రీన్ భర్త రఫీ వీరి అక్రమ సంబంధం గురించి నస్రీన్ ఇంట్లో గొడవలు ఎక్కువ కావటంతో రఫీని చంపకపోతే ఇక వారికి మనశాంతి ఉండదని నిర్ణయించుకొని తేది: 09-10-2023 రోజు రాత్రి 1030 గంటల సమయంలో నస్రీన్ తన భర్త బయటకు పోయినది చూసి భూక్యా వెంకన్నకు ఫోన్ చేసి చెప్పగా! భూక్యా వెంకన్న, అక్కనపల్లి శ్రీశైలం మరియు సారగండ్ల మధులు నస్రీన్ ఇంటిలోకి వెళ్ళి ఇంట్లో తలుపు చాటుకు దాచుకొని ఉండగా రాత్రి 11 గంటల సమయంలో రఫీ ఇంటిలోకి రాగానే ముగ్గురు కలిసి రఫీని గట్టిగా పట్టుకోని చేతులతో కొట్టి క్రిందపడవేసి గొంతు నులిమి చంపగా! నస్రీన్ బయట ఎవరు చూడకుండా తలుపులు వేసినది. రఫీ చనిపోయినది నిర్ణయించుకున్నాక చీరతో రఫీ గొంతుకు కట్టి హాలులో సీలింగ్ ఫ్యాన్ కట్టి రఫీ తానే ఉరివేసికొని ఆత్మహత్య చేసుకున్నట్లు గా చిత్రీకరించినారు. తదుపరి వారు నస్రీన్ ని బెడ్రూంలో ఉంచి గడియ పెట్టి భూక్యా వెంకన్న, అక్కనపల్లి శ్రీశైలం మరియు సారగండ్ల మధు బయటకు వచ్చి హాలు తలుపు లోపలి గడియని కిటికీ లోనుండి పొడువాటి కర్ర సహాయంతో పెట్టి ఎవరి ఇంటికి వారు వెళ్లిపోయి నారు. పై రెండు హత్యలు సినీ పక్కిలో పథకం రచించి చట్టానికి దొరకుండా ఉండాలనుకున్నా సూర్యాపేట పట్టణ పోలీస్ వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మిస్టరీని ఛేదించినారు.

నిందితుల వివరములు

1) భూక్యా వెంకన్న వ,35సం,,లు, వృత్తి: వ్యవసాయం, నివాసం: బాగ్యనగర్ కాలనీ, కుడకుడ,

2) అక్కనపల్లి శ్రీశైలం వ,, 35 సం,,లు, వృత్తి:JLM Nadigudem, నివాసం: సిరికొండ, మోతే మండలం

3)సారగండ్ల మధు వ,,24సం,,లు, వృత్తి: వ్యవసాయం, నివాసం: నామారం, మోతే మండల

4) షేక్ నస్రీన్ భర్త రఫీ, నివాసము: సూర్యాపేట పట్టణము.

ఈ కేసును ఛేదించటంలో పర్యవేక్షణ చేసిన అదనపు ఎస్పి, సూర్యాపేట DSPలను, బాగా పనిచేసిన సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్, SIలు యస్. కె. యాకూబ్, రవీందర్, ఐ.మహేంద్రనాద్ మరియు హెడ్ కానిస్టేబుల్‌లు కరుణాకర్, కృష్ణ, సైదులు, ఆనంద్, మధులను మరియు IT Cell HC సుధాకర్‌లను సూర్యాపేట ఎస్పి గారు ఈ సందర్భంగా అభినందించడం జరిగినది. ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి SP గారు రివార్డ్స్ ప్రకటించినారు. ప్రెస్‌మీట్‌లో M.Nageswar Rao, Addl.SP, Suryapet, P. Naga Bhusanam, DSP, Suryapet గార్లు పాల్గొన్నారు.

## గడప గడపకు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు



ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

**తుంగతుర్తి, అక్టోబర్27(మనం న్యూస్):** తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండలో ఎన్నికల్లో భాగంగా జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిపెస్టో గురించి కుణ్ణంగా వివరించడం జరిగింది. అలాగే ఈనెల 29న తిరుమలగిరిలో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకర్గంలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై కృషి చేస్తు ప్రతి ఊరిలో గడప గడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి పనులు తెలియజేస్తు మూడవ సారి కారు గుర్తుకు ఓటు వేసి కిశోరన్నను మెజార్టీతో గెలిపించి మన గ్రామాల అభివృద్ధికై కృషి చేయాలని ఈసందర్భంగా తెలిపయజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలపాక పరమేష్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గుండగాని శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కంచర్ల కుశలవరెడ్డి, యూత్ అధ్యక్షుడు ఒజాల ప్రవీణ్, వీరన్న, పంజాల యాదగిరి, సురేష్, సోమయ్య, రమేష్, వార్డు సభ్యులు సూర్యప్రకాష్, కట్ల చంద్రయ్య, నాగమ్మ, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల విదులలో అధికారులు అప్రత్తంగా ఉండాలి



**తుంగతుర్తి, అక్టోబర్27(మనం న్యూస్):** రాబోయే అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ప్రోసిడింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని ఈఎన్నికల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూవిధుల నిర్వర్తించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ జనరల్ గురుకులంలో మాస్టర్, ట్రైనర్లతో ప్రోసిడింగ్ అధికారులకు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రోసిడింగ్ అఫీసర్‌కు ఇచ్చే బుక్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల రోజు సిబ్బందికి తగు సూచనలు చేయాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుంచి పోలింగ్ పుర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రోసిడింగ్ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈమేరకు ప్రోసిడింగ్ అధికారులకు ఫామ్ 12 ఫారం ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకొని వినియోగించుకోవాలన్నారు. ఈసమావేశంలో వివిధ మండలాల తహసిల్దార్లు, డీటీ హరిచంద్రప్రసాద్‌తో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి

**– భువనగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షులు గ్యార సందీప్ కుమార్**



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27(మనం న్యూస్):**–ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది, మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డ్ లో భువనగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గ్యార సందీప్ కుమార్ ఇంటింటికి తిరిగి వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టే ప్రద కాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కుసుమ రాజు, శ్రీనివాస్, అలీ ,సాయి, వినయ్ ,వరుణ్ పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీతో మరొకసారి అవకాశం ఇవ్వండి: పైళ్ళ శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27(మనం న్యూస్):**–భువనగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరచాలని మరొకసారి అవకాశం ఇస్తే మోడల్ నియోజకవర్గంగా రూపుదిద్దుతానని టీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు, మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డులో పైళ్ళ శేఖర్ రెడ్డి గడప గడప కు ప్రచారం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవి, గుండు మధు, టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సీత వెంకటేష్, ట్రై అండ్ డై అధ్యక్షులు తడక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రతో శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27(మనం న్యూస్):**–మున్సిపల్ కేంద్రంలోనికి చెందిన అయ్యప్ప భక్తులు మోగులోజి శివచారి, బొడిగె సాయి, మురిపాల మనీష్ స్వాములు అయ్యప్ప దేవస్థానం నుండి శబరిమలై పాదయాత్ర ప్రారంభించడం జరిగింది ఒక యాత్ర 41 రోజుల వరకు నిరంతరం కొనసాగుతుందని వారు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కీర్తి సంజీవ, చెరుకు రాకేష్ గౌడ్, ఆడెపు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో కేసీఆర్ సభకు 40 వేల మంది జన సమీకరణ

**–కెసిఆర్ ప్రసంగం వినేందుకు స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రజలు**

**–డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 27 (మనం న్యూస్)** ఆలేరులో జరుగుతున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు 40 వేల మంది జన సమీకరణ చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలే సొంత ఖర్చులతో ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్నారని టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. గుట్టలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ఆలేరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా రావాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పే విషయాలను వినేందుకు ప్రజలు తండోపతండాలుగా వస్తారని అన్నారు. ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ దీవెనలతో విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం నాలుగు వేల కోట్లతో అభివృద్ధి చేశారని అనునిత్యం ప్రజల వెంట ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ అభివృద్ధి ఓవైపు సంక్షేమ పథకాలను ఓవైపు అమలు చేస్తూ ప్రజల దీవెనలతో మూడవసారి ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొంగిడి సునీత పోటీలో ఉన్నారని ఆమెకు 50 వేల పైచిలుకు ఓట్లతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు



**చిట్యాల, అక్టోబర్ 27(మనం న్యూస్):** వానాకాలం 2023-24 సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పాక్స్ సెంటర్ ఉరుమడ్ల మరియు చిట్యాల సెంటర్లను డిసిఎస్ఓ వి.వెంకటేశ్వర్లు, డి ఎం నాగేశ్వరరావు, డీసీవో జి.శ్రీనివాస్సందర్శిం చడం జరిగింది. ఆయా సెంటర్లకు గన్ని బ్యాగుల సరఫరా ప్రాధాన్యత క్రమంలో పంపిస్తున్నామని తెలిపారు.ధాన్యం కుప్పలు ఉన్న దగ్గర మెయిచ్చరైజ్ వచ్చే వరకు ఆర పెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ప్యాడి క్లీనర్స్ ద్వారా తూర్పారబట్టాలని తెలిపారు. మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపకముందే శుద్ధి చేసి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాన్యం కొనుగోలుకు వ్యవసాయ శాఖ ఏఈవోలు క్షేత్రస్థాయిలో సహకరించి సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. అదే విధంగా లారీలు వచ్చినవి వచ్చిన వెంటనే హమాలీల ద్వారా దింపుకోవాలని మిల్లర్ని, ధాన్యం సరఫరా చేస్తున్నా లారీ కాంట్రాక్టర్లు విధిగా ధాన్యాన్ని లారీలో లోడ్ చేశాక టార్పాలైన్లను కప్పుకొని మిల్లు వరకు చేరవేయాలని ఆదేశించారు.

# ఎండుతున్న పొలాల రైతులను తక్షణం ఆదుకోవాలి



**దామరచర్ల సెప్టెంబర్27(మనం న్యూస్ ):** జలాలను నమ్ముకుని వరి పొలాలు వేసుకున్న రైతుల పంట పొలాలు ఎండుతుంటే నిమ్మకు నీరుతినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం తీరును ఖండిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆరోపించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ కార్యకర్తలతో కలిసి ఎండిన పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సీమాంధ్ర ఓట్ల కోసం సాగర్ జలాలను అక్రమంగా ఆంధ్రకు తరలించి మిర్యాల గూడ నియోజకవర్గం రైతులను నట్టేట ముంచిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని సాగునీటి కొరత , కరెంటు కోతల తో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందివాలని వారికి సబ్సిడీ ఎరువులు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి వాక్యాలను బీ ఆర్ఎస్ నాయకులు వక్రీకరించి దిష్టిబొమ్మలు దహనం చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజలు బి ఆర్ ఎస్ నాయకులను ఊర్లోకి రానివ్వకుండా అడ్డుకుంటున్న విధానాన్ని కళ్ళు తెరిచి చూడాలన్నారు. వచ్చే ఎలక్షన్లో బి ఆర్ ఎస్ నాయకులకు తగిన గుణపాఠం తప్పక చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అల్లం నాగరాజు, కొమ్ము దాసు, విజయ్, బత్తుల శ్రీను, ఖాదర్, సద్దాం, రామయ్య, శివ, చరణ్ పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి



**తిరుమలగిరి, అక్టోబర్27(మనం న్యూస్):** రానున్న ఎన్నికలో బీజేపీ బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న ప్రకటించిన పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న వాగ్దానాలను అధికారంలో ఉండి ఇన్ని రోజులు ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ నిన్న ప్రకటించిన వాగ్దానాలు నేటి వరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ తాను ప్రకటించిన హామీలను నేటికి 10 సంవత్సరాలు అవుతున్న అమలు చేయలేదన్నారు. గత వాద్దానాలని అమలు చేయిని కేసీఆర్ కొత్త హామీలను అమలు చేస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచిందన్నారు. ఎమ్మెల్యేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం ఉద్యోగకు మాత్రం ఐఆర్ ఇవ్వడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధనాలు అనుసరిస్తున్న బీఆర్ఎస్ మతోన్మాద బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, రాయల రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**మునుగోడు అక్టోబర్ 27(మనం న్యూస్)** మునుగోడు మండలం పలివెల గ్రామంలో గొసుకొండ నరసింహ ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం రోజున పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి సంతాపాన్ని తెలియజేశారు.ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పంపించిన 10000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామశాఖ అధ్యక్షులు పూల వెంకటేశం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జెల బాలరాజ్, ,ఉపసర్పంచ్ బండ వాసురెడ్డి, ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య, వార్డు మెంబర్లు ఆనగంటి కృష్ణ, నాతి స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు పూల వెంకటేశం, దాడి శ్రీనివాస్ రెడ్డి, పాలకూరి వెంకన్న, జాలా వెంకన్న, కొండవీటి వీరారెడ్డి, బాతరాజు బిక్షం, కొండ రాజశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**త్రిపురారం అక్టోబర్ 27 మనం న్యూస్ :** త్రిపురారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం వెంకయ్య ప్రమాదవ శాత్తు కాలు ఇరగడంతో వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శిస్తున్న లితెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ & నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ వారితో పాటు పరామర్శించిన వారిలో నిడమనూరు మార్కెట్ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ దస్తగిరి, BRS త్రిపురారం గ్రామ శాఖ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే ప్రగతి సాధ్యం: కర్నాటి రమేష్ గౌడ్



**చింతపల్లి అక్టోబర్ 27 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తుందని యాచారం బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బీ ఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నాటి రమేష్ గౌడ్ మంత్రి హరీష్ రావు కలిశారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నేతృత్వంలో ఇబ్రహీంపట్నం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయ వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఇంటింటి ప్రచారం



**గుండాల, అక్టోబర్ 27, 10, 2023 మనం న్యూస్** గుండాల, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని శుక్రవారం రోజున మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పర్యాయాలు మాయ మాటలతో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గద్దెనెక్కిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనపర్తి యాదయ్య మండల కోఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ సుదగాని రామచంద్రు మైస రమేష్ దేవరాయ రమేష్ కొడపర్తి సోమన్న నరసయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**నల్గొండ- అక్టోబర్ 27 (మనం న్యూస్)** నల్లగొండ పట్టణంలో వివిధ కారణాలతో మృతి చెందిన రెండు కుటుంబాలకు నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు రూ.40 వేల ఆర్థిక సహాయం చేశారు. 12వ వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన మాతంగి ఈదయ్య అనే వ్యక్తి మృతి చెందగా శుక్రవారం ఈదయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా 18వ వార్డులో మెండే రవి అనే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందగా ప్రార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.20 వేల సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మామిడి కార్తీక్, 18వ వార్డు కౌన్సిలర్ గడిగా హిమబిందు శ్రీనివాస్, మాతంగి రాకేష్,ఎర్ర వెంకట్, మాతంగి ప్రేమ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా గండూరి నరసింహ ముదిరాజ్ ఎన్నిక



**చండూర్ అక్టోబర్ 27 ( మనం న్యూస్ )** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా చండూరు మున్సిపాలిటీకి చెందిన గండూరి నరసింహ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నన్ను నియమించిన కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సద్గుణరావు నాయొక్క కృతజ్ఞతలు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నాయందు బాధ్యతగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి సంగ్రామ్ పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి మరింత అభివృద్ధి పరుస్తా




**గుండాల, అక్టోబర్, 27, 10, 2023 మనం న్యూస్** గుండాల, ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి తనను మరోమారు గెలిపిస్తే ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి పరుస్తానని బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కోరారు శు క్రవారం రోజున మండలంలోని బండ కొత్తపెల్లి వస్తా కొండూర్ పెద్ద పడిశాల తురకల షాపురం వంగాల పాచిల్ల అంబాల గుండాల గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజలు తలను ఆశీర్వదించి రెండు పర్యాయాలు గెలిపించాలని మరోమారు గెలిపిస్తే నియోజకవర్గం లోని గ్రామాలను మరింత అభివృద్ధి పరుస్తానని ప్రజలను తెలిపారు 60 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు కేసీఆర్ పరిపాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జడ్పిటిసి గోల్కొండ లక్ష్మి రాములు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి ఖలీల్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం బిఆర్ఎస్‌ను గెలిపించాలి

**-బిఆర్ఎస్ యువనేత గుత్తా అమిత్ రెడ్డి**



**నల్గొండ అక్టోబర్ 27( మనం న్యూస్)** సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భరోసా ఇస్తున్నారని బీఆర్ఎస్ యువనేత గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రామావత్ రవీంద్రకుమార్ గెలుపు కోసం కొండమల్లేపల్లి మండలంలోని ఆంగోతు తండా, చెన్నారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ భీల్యానాయక్ , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కేసని లింగారెడ్డి , జడ్పీటీసీ యుగేందర్ రెడ్డి , నాయిని రవీందర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు దస్రు నాయక్ , చెన్నారం సర్పంచ్ దామోదర్ రెడ్డి , అంగోతు తండా సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్ ,కేతావత్ హరిలాల్ నాయక్ , లాలూ నాయక్ , రామావత్ తులసీరామ్ నాయక్ ,బద్దు నాయక్ చింతచెట్టు తండా సర్పంచ్, మూడవత్ జగ్గు బావోజి ఉన్నారు .

## దేవస్థానం దర్శనం వేళలో మార్పు

**దామరచర్ల సెప్టెంబర్ 27(మనం న్యూస్ ):** దామరచర్ల మండలం లోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలైన వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్తీశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ స్వామి దేవస్థా నములు కాలమార్పిడి జరిగినట్టు ఆలయ అధికారి మృత్యుంజయ శాస్త్రి పేర్కొన్నారు. శనివారం 28 10 2023 నా సంపూర్ణ సూర్యగ్రహణం దినమున దేవస్థానాలు మధ్యాహ్నం ఒంటిగంటకు ద్వారబంధము చేసి తిరిగి 29-10-2023న ఆలయ శుద్ధి సంప్రోక్షణ అనంతరం ఉదయం 8 గంటల నుండి స్వామి వాళ్లకు దర్శనం అభిషేకం చేయడం జరుగుతుందన్నారు. కావున భక్తులు ప్రజలు సహకరించి దేవస్థాన ఆలయ వేళలో స్వామి వార్లను దర్శించుకోవాలని ఆలయ చైర్మన్ కొందుటి సిద్దయ్య ప్రకటనలో తెలిపారు.

## విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం నేటి యువత నిరుద్యోగులు ఉద్యమాలు నిర్వహించాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు**




**కోదాడ,అక్టోబర్ 27మనం న్యూస్:** విద్యా, వైద్యం, ఉపాధి నేటి యువత బిక్ష కాదని అవి రాజ్యాంగం కల్పించిన హక్కులు అని వాటిని సాధించుకోవడం కోసం నేటి యువత, నిరుద్యోగులు పాలకవర్గాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైనదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు పిలుపునిచ్చారు. స్థానిక కోదాడ పట్టణంలోని భూపేష్ భవన్ లో ఏ ఐ వై ఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య పొత్తిళ్లలోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజన హక్కుల సాధనకు, సామాజిక అభివృద్ధికి పాటుపడుతూ యువజన ఉద్యమాల వేదికగా ముందుకు సాగిపోతున్నదని అన్నారు.

పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, విద్య వైద్య రంగాలను పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోనే ఉండాలని, అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం మరియు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ను రూపొందించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ సమర శంఖారావం పూరిస్తూ ఈనెల 29, 30వ తేదీలలో రెండు రోజులపాటు హైదరాబాద్ మహానగరంలో జరిగే రెండవ రాష్ట్ర మహాసభలకు సూర్యాపేట జిల్లా నుండి యువకులు, నిరుద్యోగులు వేలాదిగా తరలివచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తామని దాని ద్వారా ఆ నిర్దిష్ట ఖాళీలను నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా కచ్చితంగా భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ,పాషా ,మోతిన్,రాము, నసీర్,జానీ, సైదులు ,నాగులు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని




**నకిరేకల్, అక్టోబర్ 27,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణ కేంద్రంలో పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో భాగంగా భాగంగా బిఎస్పి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో గడపగడపకు బీఎస్పీ, ప్రగతి భవన్ కు ఆర్ఎస్పి అనే నినాదంతో ఇంటింటా తిరిగి బీఎస్పీ మేనిఫెస్టోను,బహుజన సిద్ధాంతాన్ని ప్రజలకు తెలియజేస్తూ, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేస్తే నకిరేకల్ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చెందలేదు అని విమర్శించారు. ఈసారి బిఎస్పి ఏనుగు గుర్తుకు ఓటు వేసి, అసెంబ్లీకి పంపిస్తే అభివృద్ధి అంటే ఎట్లా ఉంటాదో చూపిస్తాను అని అన్నారు. ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మహిళా కన్వీనర్ మర్రి శోభ,చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్,కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్,గ్యార శేఖర్,సైదులు, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మేనిఫెస్టో , అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వెళ్లి ప్రజల భుజం తట్టాలి







**-యువకులు టీఆర్ఎస్ వైపు చూస్తున్నారు**

**-కాంగ్రెస్ బిజెపి ముఖ్య నాయకులు 15 వందల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరిక**

**-బీఆర్ఎస్ పార్టీకి ఫుల్ జోష్**

**యాదగిరిగుట్ట అక్టోబర్ 27 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అభివృద్ధి సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు తిరిగి విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రజల భుజం తట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు చామల ఉదయ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిజెపి పార్టీకి చెందిన ముఖ్య నాయకులు 1500 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో యువత బీఆర్ఎస్ వైపు చూస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను వివరించి ఇతర పార్టీల నాయకులు చెబుతున్న కల్లబొల్లి మాటలను నమ్మవద్దని యూత్ కు మెసేజ్ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ని ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏదో రకంగా అందుతున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోలోని అంశాలనే కాకుండా అవసరాలకు అనుగుణంగా ప్రజలకు అవసరమైనటువంటి సంక్షేమ పథకాలు ఎన్నింటినో అమలు చేస్తూ సంక్షేమ తెలంగాణ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారని దేశంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏదీ లేదని దేశం మొత్తం తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల పైన ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని సమర్థుడైన నాయకుడు కేసీఆర్ ఏ అని కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం మరింత ప్రగతి పథంలో నడుస్తుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలో ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు చాడ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెళ్ళ నరేష్ గౌడ్ ఎం ఆర్ పి ఎస్ ఎఫ్ గౌరాయిపల్లి కాంగ్రెస్ యువజన నాయకులు వడ్లకొండ శ్రీకాంత్ ముస్తాపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపురం ఇస్తారు యూత్ కాంగ్రెస్ నాయకులు చామల సురేష్ రెడ్డి బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ పుల్లే నరేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ గోవిందా సంపత్ వడ్డెర సంఘం నాయకులు ఎస్ నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు కొండపురం నరేష్ పేట సింగారం గ్రామాల నుండి గుర్రాల మహేందర్ బత్తుల నరసింహ గుర్రాల బిక్షపతి పుట్టరాజు కులం శ్రీనివాసులు జోగు అనిల్ బొమ్మలరామారం మండలం గోవింద కాంగ్రెస్ పార్టీ నాయకులు దిరావత్ రాజేష్ నాయక్ రాజేష్ నాయక్ నవీన్ నాయక్ తాళ్ల గూడెం బిజెపి నాయకులు బత్తిని మహేష్ గౌడ్ సుదగాని సత్యనారాయణ రాకల కృష్ణగౌడ్ పిట్టల భాస్కర్ గంధ మల్ల రాములు యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామం నుండి పుట్ట నరేష్ యాదవ్ గాజుల నరేష్ గాజుల బాలకృష్ణ గాజుల సాయి తో పాటు వందనం కొద్ది మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ



**నిడమనూరు మనం,** నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం తెలంగాణ మోడల్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో గౌరవ ఆర్ ఓ జాయింట్ కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ గారు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బొల్లారం బిక్షపతి గారు పాల్గొన్నారు శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులని కొన్ని ప్రశ్నలు అడగడం జరిగింది నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా పరిషత్ ఉన్నత పా

## సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించాలి

**చింతపల్లి అక్టోబర్ 27 (మనం న్యూస్):** గ్రామాలలోని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పండించిన పత్తిని అమ్ముకోవాలని వ్యవసాయ శాఖ మండల అధికారి శ్రావణి కుమారి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 8 శాతం పత్తికి తేమ గుర్తించి నాణ్యమైన పత్తిని అమ్ముకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో దళాలను నమ్మకుండా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి అమ్ముకొని లబ్ధి పొందవలసిన అవసరం ఉందన్నారు.

## గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**చిట్యాల, అక్టోబర్ 27(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, మరియు మండల పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య , ఎంపీపీ సునీత వెంకటేష్ గౌడ్, జడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, అన్ని గ్రామాల నుండి విచ్చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పున్న కైలాస్ నేతా**



**మునుగోడు అక్టోబర్ 27(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆఫీసులో శుక్రవారం రోజున ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పున్న కైలాస్ నేతా ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారికి టికెట్లు కేటాయించాలి. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన దేవత అని అన్నారు సీనియర్ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పది సంవత్సరాల నుండి పార్టీ కోసం పనిచేస్తున్న నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అన్నారు. ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించడం సంతోషం. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.మారగొని అంజయ్య గౌడ్, బోయపర్తి లింగయ్య, పన్నాల లింగయ్య, బట్టు జగన్, బట్టు శ్రీనివాస్, బండి హనుమంతు గౌడ్, మేకల సాగర్ రెడ్డి, బడే సాహెబ్, మర్నేని రాజు, కాటం వెంకన్న గౌడ్, ఇరిగి శంకర్, ఎస్ కే ఇబ్రహీం, ఇరిగి శంకర్, అశోక్ నాయక్, మోహన్ రెడ్డి, గూడూరు నరసింహ, భీమగాని యాదయ్య, నరసింహ చారి, మధు, ప్రసాద్, రఫీ, సాగర్,రవి, గాదె యాదయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో మారుతున్న రాజకీయాలు

**- హస్తం గూటికి చేరిన మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్,ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు దంపతులు**

**- వీరి రాకతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంకు కలసి వస్తుందని జోరుగా చర్చ**



**నకిరేకల్, అక్టోబర్ 27,(మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల వేళ నకిరేకల్ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే మీద అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేత, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్‌రావు దంపతులు బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ ఇన్‌చార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. దీంతో నకిరేకల్ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లైంది. నకిరేకల్, కేతేపల్లి మండలాల్లో మంచి పట్టున్న నేతలు కాంగ్రెస్‌లోకి రావడంతో ఒక్కసారిగా సీన్ మారిందని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. వీరి రాకతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంకు కలసి వస్తుందని జోరుగా చర్చ జరుగుతోంది.

**వ్యక్తిగత ఓటు బ్యాంకే వీరి బలం...**

రాజకీయాల్లో ఎంత మంది ఉన్నా పార్టీకి ఓటు వేయించే నాయకులే ముఖ్యం. నియోజకవర్గ వ్యాప్తంగా శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌కు, నకిరేకల్, కేతేపల్లి మండలాల్లో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్‌రావు దంపతులకు వ్యక్తిగత ఓటు బ్యాంకు బలంగా ఉంది. వీరికి వ్యక్తిగతంగా అనుచరులు చాలా మంది ఉన్నారు. సుమారు 25 వేల ఓటు బ్యాంకు కలిగిన వీరు ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంకు కలిసి వస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉంటే ముందు ముందు నకిరేకల్ రాజకీయాలు ఇంకా ఎలా మారతాయో ఎదురు చూడాలి అంటున్నారు.

## మండల పాస్టర్స్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మనం మోత్కూర్:** మోత్కూర్ మండల పాస్టర్స్ కమిటీని మున్సిపల్ కేంద్రంలోని కర్మేల్ బాప్టిస్ట్ చర్చ్ లో శుక్రవారం ఏకగ్రీవంగాఎన్నుకొన్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా కాపర్తి సైమన్,పధాన కార్యదర్శిగా పరంజ్యోతి, కోశాధికారిగా వరికుంటల విజయరాజ్, ఉపాధ్యక్షులుగా రఘుఏల్, గౌరవ అధ్యక్షులుగా యేసయ్య,జాయింట్ సెక్రటరీ గా పౌల్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ సమక్షంలో ఈ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు మందుల బాబురావు, కార్యదర్శి రమేష్,



ఎలక్షన్ కమిటీ మెంబర్ సిమోన్, ఎగ్జిక్యూటివ్ మేంబర్ రాజారత్నం, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా

**– యాదగిరిగుట్ట మండలంలో బీర్ల ఐలయ్య కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు.**

**– మంగళ హారతులతో మహిళలు నీరాజనం**



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 27 (మనం న్యూస్)** రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఆలేరు నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని తనను ఆశీర్వదించండి ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్ట మండలంలో చోల్లేరు గ్రామంలో బీర్ల ఐలయ్య కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రామాజీపేట,వంగపల్లి, మైలర్ గూడెం, పెద్ద కందుకూరు, తాళ్ళ గూడెం, బహుపేట,చిన్న కందుకూరు,గ్రామాల్లో బీర్ల ఐలయ్య ప్రచారం నిర్వహించారు. బీర్ల ఐలయ్యకు మహిళలు మంగళహారతులతో నీరాజనం పట్టారు . ప్రజలు మహిళలు బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని , ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పేదొకటి చేసేదొకటిగా ఉందని ఎమ్మెల్యే గొంగిడి సునీత ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఏ కాంట్రాక్టు చేసిన 20 నుండి 30% తీసుకొని నాణ్యతలేని పనులను ఆరోపించారు. చోల్లేరు గ్రామానికి చెందిన సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మోట కొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నాయకులు,తుర్కపల్లి మండలం,మోతిరామ్,ఏనకింది తండా,బొమ్మలరామారం మండలం,పిల్లిగుండ్ల తండా,కేకే తండా,గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు. ఇది ఇలా ఉండగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి స్వంత గ్రామం వంగపల్లి లో బీర్ల ఐలయ్యకు ప్రజలు మహిళలు నీరాజనాలు పట్టారు. యాదగిరిగుట్ట జడ్పిటిసి అనురాధ స్వంత గ్రామంలో బీర్ల ఐలయ్య ప్రచారం జనసంద్రంగా మారింది. చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని బీర్ల ఐలయ్య కోరారు. ఏ గ్రామంలో ప్రచారం నిర్వహించిన ఆ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో టిఆర్ఎస్ బిజెపి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిర్ఫోర్స్ ఇంజనీర్ తాడూరు లక్ష్మారెడ్డి మృతదేహానికి జాతీయ జెండా కప్పి నివాళు లర్పించిన ఎయిర్ఫోర్స్ శాఖ అధికారులు



**మనం మోత్కూర్:** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ధర్మపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఎయిర్ఫోర్స్ ఇంజనీర్ తాడూరు లక్ష్మారెడ్డి 75 ఈనెల 25న హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు గురువారం ఎయిర్ఫోర్స్ శాఖ అధికారులు లక్ష్మారెడ్డి నివాసానికి విచ్చేసి లక్ష్మారెడ్డి మృతి దేహానికి జాతీయ జెండా కప్పి నివాళులర్పించారురు ఆయనకు భార్య పద్మజ, ముగ్గురు కొడుకులు ఉన్నారు, కొడుకులు సుధీర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డిలు అమెరికాలో ఉండటంతో వారు వచ్చేవరకు అంత్యక్రియలను ఆపారు. శుక్రవారం లక్ష్మారెడ్డి మృతదేహాన్ని ధర్మపురానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. లక్ష్మారెడ్డి, పద్మజ దంపతులు ధర్మాపురంలో రూ. 50 లక్షలు స్వచ్ఛందంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాన్ని పునర్ నిర్మించారు .గత ఫిబ్రవరి 11న మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి తదితరులు కలిసి ఆలయాన్ని ప్రారంభించిన విషయం విధితమే కాగా ఈ అంత్యక్రియల్లో పుర అధ్యక్షురాలు తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి లక్ష్మి నరసింహ రెడ్డి ,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త హామీలతో, ప్రజలను నమ్మించి, మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపి, బిఆర్ఎస్

**మనం మోత్కూర్** కొత్త హామీలతో, ప్రజలను నమ్మించి, మళ్ళీ అధికారం లోకి రావాలని చూస్తున్న బిజెపి బి ఆర్ ఎస్ సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో సీపీఎం పార్టీ శాఖ సమావేశం మెండు శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో, ఆయన పాల్గొని, మాట్లాడుతూ, గత ఎన్నికల్లో, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని, విదేశాల్లో దాచిన నల్ల డబ్బును తెచ్చి, ప్రతి భారతీయుని ఖాతాలో వేస్తామని, ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా, ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని, అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం, పదేండ్ల పాలనలో, ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరంచేసి, ఉన్న ఉద్యోగాలు ఊడే, ప్రయత్నం చేసిందని, అన్నారు. ఎన్నడూ లేని విధంగా, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి, గ్యాస్ పై ఉన్న సబ్సిడీ కూడ రద్దు చేసిందని గుర్తు చేశారు.



%+టూ% పేరుతో పన్నులు వేసి నిత్యావసర వస్తువులు సామాన్య, పేద ప్రజలు కొనలేని పరిస్థితి కల్పించిందని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు, కార్మిక చట్టాల రద్దు, ఉపాధి హామీ చట్టం కుదింపు లాంటి, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, రైతు, కార్మిక, కూలీల, కడుపు కొట్టిందని విమర్శించారు. వ్యక్తి గత స్వేచ్ఛను, పత్రికల గొంతును నొక్కుతుందని, ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, కుల మతాల మధ్య విభేదాలను సృష్టించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందని, విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం, కొన్నేండ్లుగా పోరాడుతున్నా, పదేండ్లు అధికారంలో ఉండి కూడా పట్టించుకోని మోడీ సర్కార్, ఎన్నికల ముందు బిల్లు పెట్టీ, వచ్చే ఎన్నికల్లో అమలుచేస్తామనడం ఏమిటని, ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని, కెసిఆర్ ప్రభుత్వం, ఉద్యోగ, ఉపాధి కల్పన, నిరుద్యోగ భృతి, పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, పూర్తి స్థాయి రుణమాఫీ, లాంటి అనేక హామీలు ఇచ్చి, అమలు చేయడంలో విఫలమైందని, విమర్శించారు. గత హామీలు అమలు చేయలేని ప్రభుత్వాలు, కొత్త హామీలతో, ప్రజలను నమ్మించి, మళ్ళీ అధికారంలోకి రావాలని, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో బిఅర్స్, చూస్తున్నాయని, ఈ ఎన్నికల్లో ప్రజలు చైతన్య వంతంగా, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, శాఖ కార్యదర్శి ఎన్నం వెంకట్ రెడ్డి, పానుగుల గోపిచంద్, బాసాని సత్తమ్మ, ఎన్నమ్ కళమ్మ, పానుగుల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు సంక్షేమం..!

**పెట్టుబడి సాయం ఎకరాకు 16 వేలు..!**

**నల్లమోతు భాస్కరరావు**





**మిర్యాలగూడ అక్టోబర్ 27 (మనం న్యూస్) :** మిర్యాలగూడ అభివృద్ధిని కొనసాగించేందుకు మూడోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని బాదలాపురం అవంతీపురం, యాద్గార్ పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండా, ఊట్లపల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రచారాలకు చేరుకున్న ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలికారు. రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వగ్రామంలో యువకులు ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కరరావు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి జరిగి, ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు లభించాయన్నారు. రానున్న తెలంగాణ ప్రభుత్వంలో రైతుబంధు పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏడాదికి 16వేల రూపాయలు పెంచి ఇస్తామన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో లో అన్ని వర్గాల సంక్షేమ కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రైతు బీమా తరహాలోనే ప్రతి పేద కుటుంబానికి ఎల్ఐసి ద్వారా ఐదు లక్షల జీవిత బీమా చేసి ఆయా కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. అదే విదంగా యాదగిరి పల్లి నుంచి వివధ పార్టీలకు చెందిన వారు బీఆర్ ఎస్ లో చేరారు. వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్, సర్పంచులు పతంగి శోభారాణి సైదులు, దుగ్యాల వెంకన్న, దుండిగాల యాదమ్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చీమట పద్మ మదర్, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సైదులు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్లు వెలిశెట్టి రామకృష్ణ, పాదూరి సంజీవరెడ్డి, నాయకులు మనోహర్ రెడ్డి, వెంకటేశ్వర్లు జెట్టి లింగయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఖిల్లపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం

**– ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్**



**చింతపల్లి అక్టోబర్ 27 (మనం న్యూస్):** దేవరకొండ ఖిల్లపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఏఐసీ సీ నేతృత్వంలో ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యేల జాబితాలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేనావత్ బాలు నాయక్ పేరు ప్రకటించడం ద్వారా హైదరాబాదులో శుక్రవారం రాత్రి కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో 50వేల అత్యధిక మెజార్టీతో బాలు నా యక్ గెలుపొందడం ఖాయమని జోస్యం చెప్పారు. అభిన ందించిన వారిలో చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగిరేకుల గోవర్ధన్, గుండ్లపల్లి నర్సింహారెడ్డి, మునుగుంట్ల శేఖర్ గౌడ్, గడ్డం పురుషోత్తం రెడ్డి, పాల్గొన్నారు.

## 35వ వార్డులో కంచర్ల భూపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**నల్గొండ అక్టోబర్ 27( మనం న్యూస్)** ఎన్నికల ప్రచారంలో భాగంగా గెలుపే లక్ష్యంగా నలగొండ టిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి శుక్రవారం నల్గొండ పట్టణంలోని 35 వ వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక నాయకులు వార్డు ప్రజలు ఎమ్మెల్యే కంచర్లకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో నల్గొండ నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందిందని నల్గొండ పట్టణం అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించి వార్డులోని అన్ని సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తామని అన్నారు, ఆదమర్చి కాంగ్రెస్కు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ప్రజలకు రావని, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తేనే పథకాలు అవుతాయని ఓటర్లను కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి వెంకన్న, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.